# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 25 | ఆగస్టు | 2023 | పేజీలు : 7




## పెండింగ్‌లో పనులను వెంటనే పూర్తిచేయాలి



**పెన్‌పహాడ్ ఆగస్టు 24 మనం న్యూస్:** మండల పరిధిలోని నాగులపహాడ్, దోసపహాడ్ గ్రామ పంచాయితీలలోని సంపద వానల స్థలాలను గురువారం జడ్పీసీఈఓసురేష్ ఆకస్మీకంగా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పెండింగ్‌లో క్రీడా ప్రంగాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి వనాల గేట్లు వద్ద పెన్సింగ్ ఏర్పాటు చేసి గుంతలు తీసి మొక్కలు నాటడం పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ నరేష్, ఏఈ పాండు నాయక్, బిఆర్ఎస్ నాయకుడు దొంగరి యుగేంధర్, ఎపిఓ రవి, ఏక స్వామి తదితరులు పాల్గోన్నారు.

## పలుచబడుతున్న..
# పట్టుకోసం తహతహ...?

- వామపక్షాల ప్రయాణం ఈ ఎన్నికల్లో ఎటు కమ్యూనిస్టులను.. కలుపుకునేందుకు, కాంగ్రెస్ సిద్ధమా..?
- కలిసొచ్చే పార్టీలతో కలుస్తాం అనటంలో మతలబ్ ఏంటి
- భవిష్యత్‌పై.. ఎర్ర జెండాల తర్జన.. భర్జన..
- బిఆర్ఎస్‌తో పొత్తు పోసగక పోవడానికి కారణమేంటి
- అయితే ఆ ఒడ్డు... లేదా ఈ ఒడ్డా.. అంటు ఎద్దేవా చేస్తున్న రాజకీయ పక్షాలు

**సూర్యాపేట ఆగస్టు 24 మనం ప్రతినిధి:** తెలంగాణలో వామపక్ష పార్టీల ప్రయాణం ఈ ఎన్నికల్లో... ఎటు అనే విషయమై సర్వత్ర చర్చ సాగుతుంది....... ఒకప్పుడు కమ్యూనిస్టులు ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలలో తమ హవాను కొనసాగించుకున్న సంద ర్భాలు లేకపోలేదు.... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ఉభయ కమ్యూనిస్టులు తమ ఉనికి ని కొల్పోవడం మొదలై ఆయా జిల్లాలలో అంతో ఇంతో ఉనికి కొనసాగుతూనే ఉంది....... అయితే నాడు భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం.... తెలంగాణ సాయుధపోరాటాన్ని చేసిన ఎర్ర జెండా..... భారత దేశంలోనే ఒక ప్రత్యేకతను సంతరించుకుంది....... అలాంటి బీద బడుగుబలహీన వర్గాల పార్టీగా పేరుగాంచిన ఉభయ కమ్యూనిస్టులు నేడు తన ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చుకుని కొట్టుమిట్టాడుతున్నాయి...... దీనికి కర్ణుడి చావుకు వెయ్యి కారణాలన్నట్టుగా..... విమర్శలు వినిపిస్తున్నాయి..... ఉమ్మడి నల్లగొండ జిల్లా విషయానికి వస్తే మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో అధికార బిఆర్ఎస్ పార్టీ విసిరిన ఆకర్ష్ గాలానికి పడిపోవడం తెలిసిందే....... ఈ ఉప ఎన్నికల్లో వామ పక్షాలు మద్దతు ఇచ్చిన అభ్యర్థి విజయం సాధించడంతో కమ్యూనిస్టులలో కొత్త ఆశాలు చిగురించాయి...... అంతేకాకుండా ఈ ఉప ఎన్నికల విజయోత్సవ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇకముందు జరుగున్న ఎన్నికల్లో కూడా వామపక్షాలతో కలిసి ముందుకు కొనసాగుతామనే ప్రకటించడం కమ్యూనిస్టులలో నూతన ఉత్సాహం..... కొత్త ఆశలకు తెరలేపింది..... అయితే సార్వత్రిక ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో బిఆర్ఎస్‌తో పొత్తు విషయం...... పటాపంచలు కావడంతో ఉభయ కమ్యూనిస్టులు తిరిగి తమ గమనం ఏమిట నే సందిగ్ధంలో పడి కొట్టుమిట్టాడుతున్నాయి...... అధికార పార్టీతో పొత్తు వికటించిన నేపథ్యంలో తమతో కలిసి వచ్చే పార్టీలతో కలిసి జరుగనున్న అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో కమ్యూనిస్టులు బరిలో దిగేందుకు ప్రయత్నాలు చేస్తు ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం....... ఇదంతా ఒకేత్తెతే ఉభయ కమ్యూనిస్టులకు ఇలాంటి పరిస్థితులు ఎదురుకావడానికి కింది స్థాయిలో కార్యకర్తలు, నాయకులను సంప్రదించకుండానే క్షేత్రస్థాయిలో నిర్ణయాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి...... దీనికి నిదర్శనమే సాగర్, మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి మద్దతు ఇవ్వడం అప్పట్లో పార్టీలో నాయకులు కొంతమంది బహిరంగంగానే అధిష్టానం నిర్ణయాన్ని వ్యతిరేకించిన ..

## సినిమా ప్రదర్శనలు అన్ని థియేటర్లలో ప్రశాంతంగా జరిగాయి

**- జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి**



**భువనగిరి, ఆగస్టు 24 (మనం న్యూస్):** జిల్లాలో గాంధీ చలన చిత్రాన్ని 27,305 మంది విద్యార్థినీ విద్యార్థులు వీక్షించారని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా కలెక్టరు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సూచనలు, మార్గనిర్దేశకంలో జిల్లాలో ఈనెల 14 నుండి 24 వ తేదీ వరకు జిల్లాలోని 8 సినిమా థియేటర్లు భువనగిరి లోని వసుంధర, భద్రాద్రి, వలిగొండ లోని శ్రీవెంకటేశ్వర, చౌటుప్పల్ లోని అంజిరెడ్డి, శ్రీనివాస, మోత్కూర్ లోని శ్రీ వెంకటేశ్వర, రాజపేట లోని వంశీచక్ర, యాదగిరిగుట్ట లోని లక్ష్మి సినిమా థియేటర్లలో ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1-30 గంటల వరకు గాంధీ చలన చిత్రాన్ని జిల్లాలోని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యారులు తిలకించారని తెలిపారు. సినిమా ప్రదర్శనలకు సంబంధించి థియేటర్లలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందని, బస్సుల సౌకర్యం కల్పించి విద్యార్థులను స్కూళ్ల నుండి థియేటర్లకు, తిరిగి స్కూళ్లకు చేర్చడం జరిగిందని, సినిమా ప్రదర్శనలు అన్ని థియేటర్లలో ప్రశాంతంగా జరిగాయని, థియేటర్ల యాజమాన్యాలు, పోలీస్ శాఖ, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ కమిషనర్లు, తహశీలుదార్లు, మండల అభివృద్ధి అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యాలు గాంధీ చలన చిత్ర ప్రదర్శనలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పాటునందించారని తెలిపారు.

## రాష్ట్రమంతా ఒకే విధమైన కామన్ బోర్డు పరీక్ష ఫీజులు

**- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**నల్గొండ, ఆగస్టు 24 (మనం న్యూస్ ) :** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి సూచనల మేరకు కామన్ బోర్డ్ పరీక్ష ఫీజుల విషయం గూర్చి ఉమ్మడి నల్లగొండ జిల్లా ట్రస్మా నాయకులు నేడు రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారిని కలిసి రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో వసూలు చేస్తున్న జిల్లా కామన్ బోర్డ్ పరీక్ష ఫీజుల వ్యత్యాసాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి ట్రస్మా నాయకులతో మాట్లాడుతూ వివిధ జిల్లాలలో విద్యాశాఖ అధికారులు వసూలు చేస్తున్న కామన్ బోర్డ్ ఫీజుల తేడాలను గుర్తించామని, రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో అత్యధిక ఫీజులు తీసుకుంటున్నట్లు మా దృష్టికి వచ్చిందని త్వరలో అట్టి ఫీజుల విషయంలో ఒకే విధమైన కామన్ బోర్డ్ ఫీజులు ఉండేటట్టు చూస్తానని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ విద్యాశాఖ వసూలు చేస్తున్న కామన్ బోర్డ్ ఫీజులు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల మాదిరిగా ఉండేటట్టు చూడాలని ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి విషయాలను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ కు తెలియజేసి తగు చర్యలు తీసుకునేటట్టు సూచిస్తానని హామీ ఇచ్చారు. ఇదే సందర్భంగా తగ్గించిన పీజుల చెల్లించడానికి వారం రోజులు వ్యవధి ఇవ్వాలని రాష్ట్ర ట్రస్మా నాయకులు యనాల ప్రభాకర్ రెడ్డి కోరారు.అంతేగాకుండా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ఎన్. రెడ్డి, రాష్ట్ర జిల్లా స్థాయిలలో ప్రభుత్వం నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాల్లో ప్రైవేటు ఉపాధ్యాయులకు సైతం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు అవకాశం కల్పించాలని కోరారు. ఇందుకు మంత్రిగారు సానుకూలంగా స్పందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, పగడాల జలంధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శులు జి.వి. రావు ,మిరియాల దుర్గాప్రసాద్,కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్ ,ప్రచార కార్య దర్శులు గిరిధర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, అజీజ్ పాల్గొన్నారు



# నా జీవితం ప్రజా సేవకి అంకితం

## :అవినీతి రహిత కోదాడ నా లక్ష్యం డా:అంజి యాదవ్

## :పోటెత్తిన జన సంద్రోహం



**కోదాడ,ఆగష్టు 24 మనం న్యూస్:** నా జీవితం ప్రజాసేవకే అంకితం అవినీతి రహిత కోదాడే లక్ష్యంగా కోదాడ నియోజకవర్గం మొత్తం పర్యటిస్తున్నానని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు.గురువారం మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా కోదాడ పట్టణ ప్రధాన రహదారిలో భారీ జనసంద్రోహం నడుమ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ అంజి యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో గత ఐదేళ్లలో జరిగిన అవినీతి అక్రమాలు ప్రజలు చూస్తున్నారు అని అన్నారు.ఇంకా గ్రామాలలో ప్రభుత్వ పథకాలు అందక ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతూ పిల్లల్ని స్కూలుకు కూడా పంపించలేని జీవితాలు నియోజకవర్గంలో కోకొల్లలుగా ఉన్నాయని అన్నారు.అధికార పార్టీ అసమ్మతి నాయకులు,ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్నికలు వస్తున్నాయంటే సీటు మీద ఉన్న ప్రేమ ప్రజల సమస్య మీద కనిపించడం లేదని వారు ఎక్కడైనా కోదాడ నియోజకవర్గ సమస్యలపై గలమెత్తిన చరిత్ర గాని దాఖలాలు గాని లేవని అన్నారు.ప్రజలు గమనిస్తున్నారు ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారు ఎలాంటి వాళ్ళు అధికారంలోకి వస్తే నియోజకవర్గం బాగుపడుతదో వారికి బాగా తెలుసని అన్నారు.నియోజకవర్గంలో కొత్త తరాన్ని యువతను కోరుకుంటున్నారు అన్నారు. రాబోయే రోజులలో జరిగే ఎన్నికలలో నేను నియోజకవర్గ నుంచి పోటీ చేస్తాను ప్రతి ఒక్కరూ నన్ను ఆదరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశనేని,తోట కమలాకర్,వినయ్,శ్రీకాంత్,కతివనాల వెంకన్న,బండి గోపి,అల్లే బోయిన పవన్,గుంజ నవీన్,మొండితోక బాబు,జానకి రాములు,బాలు, గణేష్,బాలాజీ, సైదులు,కిషన్,శ్రీవాణి ,వీరలక్ష్మి,సునీత,రమణ,గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవ సంస్థ సేవలు అభినందనీయం

## ..ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,ఆగష్టు 24 మనం న్యూస్:**
శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల స్వచ్ఛంద సేవా సంస్థ గత 15 సంవత్సరాలుగా వికలాంగులను,అనాథలను చేరదీసి సేవ చేయడం అభినందనీయమని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం వసంతపురం గ్రామ సర్పంచ్ పులిగండ్ల శ్రీనివాసరావు, జానకి దంపతులు అనాథ పిల్లలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకల పేరుతో డబ్బు వృధా చేయకుండా అనాథలకు చేయూతనిచ్చేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. మానసిక వికలాంగులను అనాథలను చేరదీసి సేవ చేస్తున్న శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు శనగల జగన్ మోహన్ ను సంస్థ సిబ్బందిని ఈ సందర్భంగా వారు అభినందించారు.అనాథాశ్రమానికి తన వంతు సహాయ సహకారా లుతప్పక అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాదా రెడ్డి, మేకల వెంకట్రావు,పోటు రంగారావు,తీగల కరుణాకర్,రఘు,యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరికలను చూసి బీఆర్ఎస్ పార్టీలో వణుకు

## ..సంగ్య తండా నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు......... ... టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, ఆగష్టు 24 (మనం న్యూస్):** ఆలేరు నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారని దీంతో టిఆర్ఎస్ పార్టీలో వణుకు పుడుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం సంగ్యతండా కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇస్తామని, అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ లోను కట్టిస్తామని, ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని రైతులకు అందజేస్తామని, రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు రైతు బీమాను అందిస్తామని అన్నారు. స్థలము లేని నిరుపేదలకు స్థలాలను కేటాయించి ఇండ్లు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తామని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని పార్టీలో ఉండి విసిగి చెందిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీలోకి వలసలుగా వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి తగిన ప్రాధాన్యం లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో,ఆలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లోకి చేరుతున్నామని ప్రతి ఒక్కరం సైనికుల్లా పనిచేసి, బీర్ల ఐలయ్య ను ఆలేరు ఎమ్మెల్యే గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలోకి ముల్కపల్లి మాజీ ఎంపీటీసీ నునవత్ ఊమ్లా నాయక్,మాజీ సర్పంచ్ భూక్య మీట్యా నాయక్,నునవత్ శంకర్ నాయక్ సీనియర్ నాయకుడు, భీమ్లా నాయక్,జాలియా నాయక్,దేవుల, సోమ్లా,సీతారాం,వషూరాం,తుకారం,రాజ్య,బాషా్యా,పుల్యా,చంద్య,రాజు,లోక్య,బిచ్చ,లక్ష్మణ్,గోవింద్,ఉపేందర్,భూక్య రాములు, సోమ్లా,వీరన్న తదితరులు సంగ్య తండా ఉమ్మడి ముల్కపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ లోకి చేరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, తుర్కపల్లి పట్టణ అధ్యక్షులు సోమల్ల వెంకటేష్, ఎంపీటీసీ మోహన్ బాబు,ఎస్టీ సెల్ పట్టు నాయక్, ఎస్సీ సెల్ సోన్నయిల రఘు, బీసీ సెల్ రామగోని వెంకటేష్,ఉప సర్పంచ్ వెంకటేష్ ,ఓబీసీ జిల్లా కార్యదర్శి దొంకేన వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, సీనియర్ నాయకులు సురేందర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆగబుషి ,రాతిరాం నాయక్, బాలు నాయక్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలమల్లు,బొల్లారం జగదీష్,రాజు,అమర్, యూత్ ప్రధాన కార్యదర్శి వల్లపు రమేష్,వినాయక్, రమేష్, నరేందర్,నవీన్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు..

# పలుచబడుతున్న.... పట్టు కోసం తహతహా.....?

(మొదటి పేజీ తరువాయి)

విషయం విధితమే.... అంతేకాకుండా గత సంవత్సరకాలం నుండి అధికార బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో అడపదడపగానే పోరాటాలు చేశారనే అపవాదు ఆ పార్టీలకు ప్రజల నుండి లేకపోలేదు...... దీనికి ప్రధాన కారణం భవిష్యత్‌లో బిఆర్ఎస్‌తో దోస్తీ కోసమని విమర్శలు గుప్పుమన్నాయి...... అలాంటిది నేడు బిఆర్ఎస్ పొత్తు లేకపోవడంతో ప్రజల్లో కొంత అపవాదును మూట కట్టుకునే పరిస్థితి ఆ పార్టీలకు ఏర్పడింది..... ఒకప్పుడు కమ్యూనిస్టుల మద్దతు పోరాటాలతో ప్రభుత్వాలనే మార్చిన చరిత్ర ఆ పార్టీలకు ఉంది...... కానీ నేడు ఆ నాటి పరిస్థితులకు ఇనాటి పరిస్థితులకు చాలా వ్యత్యాసం పార్టీలలో కనిపిస్తుంది...... భవిష్యత్‌పై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎర్రజెండా పార్టీలలో తర్జన భర్జన మొదలైంది...... ఇదిలా ఉండగా ఇప్పటికే ప్రజల్లో అయితే ఆ ఒడ్డు.... లేకుంటే ఈ ఒడ్డా అన్న చందంగా కమ్యూనిస్టుల వ్యవహారం మారిందని ఇతర పార్టీల నుండి వినిపిస్తున్నాయి..... ఇదిలా ఉండగా జరుగనున్న ఎన్నికల్లో ఉభయ కమ్యూనిస్టులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తమ పరిస్థితిని మెరుగు పరుచుకుంటారో, మరింతగా మంట కలుపుకుంటారో వేచి చూడాల్సిందే మరి••

## సాయి మందిరంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణుల పూజలు



**గుండాల, ఆగష్టు 24(మనం న్యూస్) :** ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి ఆలేరు నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రోజున మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచి మంత్రి పదవి దక్కాలని సాయినాథునికి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ నెంబర్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ తాండ్ర శోభన్ మద్దుల బాల్రెడ్డి మధురమైన రామళ్ళు అన్నపర్తి యాదగిరి ఎండి అబ్బాస్ నాగరాజు సోమిరెడ్డి దశరథ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



**గుండాల, ఆగష్టు 24(మనం న్యూస్):** మండలంలోని తురకల షాపురం గ్రామానికి చెందిన పొన్నగాని లక్ష్మీ నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి గురువారం రోజున బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ సహకారంతో మృతురాలు కుటుంబానికి గ్రామ బిజెపి పార్టీ శ్రేణులు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు చొప్పరి పరమేష్ చెడ నాగన్న పురుగుల నరేష్ గడ్డం దయాకర్ వంగూరి యాదయ్య పొన్నగాని యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆసరా పెన్షన్ల పెంపు పంపిణీ

**..ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.**



**మునుగోడు ఆగష్టు 24(మనం న్యూస్) :** మునుగోడు నియోజకవర్గానికి 4వ సారి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిగారిని ప్రకటించిన సందర్భంగా(హైదరాబాదులోని) తన నివాసం నుండి బయలుదేరి ఆందోల్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం 300 కార్లతో ర్యాలీగా బయలుదేరిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు మండల కేంద్రా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేశారు అనంతరం స్థానిక ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో గురువారం వికలాంగులకు పెంచిన ఆసరా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బి ఆర్ యస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దివ్యాంగుల ఆసరా పెన్షన్ 3016 రూపాయల నుంచి 4016రూ. వరకు పెంచిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశాడు వికలాంగులు వర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచిన నియోజకవర్గ వికలాంగుల పెన్షన్ మొత్తం 2 కోట్ల 61లక్ష 68వేల 256 రూపాయలు మంజూరు చేశారు ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. రానున్న రోజుల్లో నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని ప్రజల కోసం ఎల్లవేళలా అండగ ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి ఎంపీటీసీ ఈద నిర్మల శరత్ బాబు ఎంపిడిఓ భాస్కర్ జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి మండలాధికారులు ఆయా మండలాల ఎంపీటీసీలు జడ్పీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అమలవుతున్న పథకాలు ఏ రాష్ట్రంలోనూ లేవు

**--తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్**



**మోత్కూరు, ఆగష్టు 24(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు ఏ రాష్ట్రంలో లేవు అని సీఎం కేసీఆర్ పేదల మనసెరిగి పాలన చేస్తున్నారని, అందుకు ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, ఉచిత విద్యుత్, కేసీఆర్ కిట్, బీసీ బంధు, దళితబంధు లాంటి పథకాలే నిదర్శనమని, ప్రజలెవరూ కోరకముందే సంక్షేమ పథకాలపై ఆలోచన చేసి ఆచరణలో పెట్టి అమలు చేస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఎల్ఎన్ గార్డెన్స్ లో గురువారం మున్సిపాలిటీతో పాటు మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన 1077 మంది దివ్యాంగులకు రూ.4016 పింఛన్ల పెంపు ప్రొసీడింగ్ కాపీల అందజేత, మోత్కూరు మండలంలో 93 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అధిక పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ.వెయ్యిలోపే పింఛన్ ఇస్తున్నారన్నారు. దివ్యాంగులు వేరే పని చేసుకునే అవకాశం ఉండదని, వారికి ఎంతో కొంత ఆసరయ్యేలా వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా సీఎం కేసీఆర్ రూ.4016 పింఛన్ ఇస్తున్నారని, వృద్ధులు, వికలాంగులకు కూడా త్వరలోనే పింఛన్ల పెంపు ఉంటుందని తెలిపారు. పదేళ్ల ముందు గత పాలకుల పాలనలో ప్రజలు ఎంతో గోస పడ్డారని, ప్రతిపక్ష నాయకుల మాయలో పడి మళ్లీ ఆ గోసను తెచ్చుకోవద్దన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో అమలవ్వడం లేదని, సీఎం కేసీఆర్ భోళాశంకర్ లాంటి మనిషి అని, ఏ వర్గం ప్రజలను మరువకుండా సంక్షేమ పథకాలందిస్తున్నారని, గ్రామాలు, పట్టణాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. మోత్కూరు మున్సిపాలిటీకి ఇప్పటికే రూ.20 కోట్లు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మెయిన్ రోడ్డు విస్తరణకు రూ.4 కోట్లు మంజూరైనందున ఆ పనులు కూడా త్వరలోనే జరుగుతాయన్నారు. తిరుమలగిరి ప్రగతి నివేదన సభకు వచ్చిన మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు మోత్కూరు మున్సిపాలిటీకి రూ.10 కోట్లు మంజూరు చేయించారని, ఆ నిధులను సీసీ రోడ్లు, మురికి కాల్వలు, కాలనీల అభివృద్ధికి ఖర్చు చేయాలని చెప్పారు. నియోజకవర్గంలో గతంలో పోల్చితే ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలు చూస్తూనే ఉన్నారని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు పని చేస్తున్నారని, ఇది ఇలానే కొనసాగాలంటే ప్రజలంతా సీఎం కేసీఆర్ కు అండగా నిలవాలని, రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, ఇన్చార్జి డీఆర్డీవో నాగిరెడ్డి, జడ్పీటీసీలు గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, శ్రీరాముల జ్యోతిఅయోధ్య, ఎంపీపీలు రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, దర్శనాల అంజయ్య, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షులు కొండా సోంమల్లు, తీపిరెడ్డి మేఘారెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ మారయ్య, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, కౌన్సిలర్లు గుర్రం కవితలక్ష్మీ నర్సింహారెడ్డి, పురుగుల వెంకన్న, కూరెళ్ల కుమారస్వామి, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, గిరగాని శ్రీను, గజ్జి మల్లేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ



**త్రిపురారం, ఆగష్టు 24 (మనం న్యూస్):** మండలంలోని గుంటిపెల్లి అన్నారం గ్రామంలో ఇరిగి మట్టయ్య కాలం చెల్లించడం జరిగినది. బుసిరెడ్డి ఫౌండేషన్ తరుపున అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధం గా ఉంటుందని, సహాయం కోసం 91103 62628, 9346534535 నెంబర్లను సంప్రదించాలని కో – ఆర్డినేటర్ మండలి లింగయ్య తెలిపారు.

## ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కలిసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు అక్రమ్ యాదవ్



**చింతపల్లి ఆగష్టు 24 (మనం న్యూస్):** దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా రామావత్ రవీంద్ర కుమార్ పేరును ప్రకటించడం వల్ల మదనాపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు అక్రమ్ యాదవ్ గురువారం రవీంద్ర కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మేరకు ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రవీంద్ర కుమార్ ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. ఎన్నికలలో ప్రజలందరూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి విజయవంతంగా అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు.

## మృతుడు ఎలిమినేటి వెంకటయ్య కుటుంబానికి అండగా నిలిచిన బీర్ల ఫౌండేషన్

**ఆత్మకూరు(ఎం), ఆగష్టు 24 (మనం న్యూస్):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎలిమినేటి వెంకటయ్య పొలం దగ్గర నిన్న అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతుని స్వగృహంలో భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సహకారంతో 5000 వేల రూపాయలను మృతుని కుమారుల చేతులకు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, ఉప సర్పంచ్ దోంతరబోయిన నవ్య భాస్కర్, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి వార్డు సభ్యులు ఎలిమినేటి మురళి, వరికుప్పల శేఖర్, నాయకులు ఏద్దు వెంకటేశ్వర్లు, దిగొజు నర్సింహా చారి, పైళ్ల దామోదర్ రెడ్డి, కోల ప్రభాకర్ , యెలగందుల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలగందుల మహేష్, చిత్తర్ల అనిల్, కిరణ్, ఎలిమినేటి నర్సింహా, సురేష్, రాజు, కందడి కందడి మధు, భరత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మయంగా మారిన గొడకొండ్ల రహదారి

..పట్టించుకోని అధికారులు



**చింతపల్లి, ఆగష్టు 24(మనం న్యూస్):** చింతపల్లి మండలం సాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారి నుంచి గోడకొండ్ల గ్రామానికి వెళ్లే రహదారి గుంతల మయంగా మారింది. ఈ రహదారి గుండా నిత్యం వందలాదిగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి పూర్తిగా గుంతల మయంగా మారింది. వాహన చోదకులు రాత్రి వేళల్లో వెళ్తున్నపుడు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ విషయంపై అధికారులు పట్టించుకోకపోవడం వల్ల వాహన చోదకులకు శాపంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి: అల్వాల మనోహర్ గౌడ్,రహదారి పూర్తిగా గుంతల మయంగా తయారయ్యింది. సంబంధిత శాఖ అధికారులు గ్రామంలో పర్యటించి రోడ్డు తాత్కాలిక నిర్మాణ పనులు చేపట్టాలి.

# అసమ్మతి కాదు.....ఆవేదన...

## రాష్ట్రంలో ఎక్కడ పోటీ చేసినా మోత్కుపల్లి గెలుస్తారు

**యాదగిరిగుట్ట,ఆగస్టు 24 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు కు రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలోనైనా పోటీ చేయమని ఆదేశిస్తే ఆ నియోజకవర్గంలో గెలిచే సత్తా మోత్కుపల్లి నరసింహులు ఉందని ఇప్పటికైనా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మోతుపల్లి అభిమానులు కోరారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని మహేశ్వరి ఫంక్షన్ హాల్ లో మోతుపల్లి అభిమానులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలేరు నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో గి రెడ్డి ముకుందా రెడ్డి, దడిగ ఇస్తారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో మోత్కుపల్లి నరసింహులు కు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మోత్కుపల్లి నరసింహులను పిలిచి దళిత బంధు పథకానికి రూపకల్పనలో మీరు పాలుపంచుకోవాలని మీ సహకారం అవసరమని దళితులకు దళిత బంధు ఎంతో ఉపయోగపడుతుందని అభివృద్ధి చెందుతారని చెబితే ముఖ్యమంత్రిపై నమ్మకం ఉంచి మోత్కు పల్లి టిఆర్ఎస్ పార్టీలో చేరారని టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతారని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశిస్తే రాష్ట్రంలో ఏ నియోజకవర్గ నుండైనా



పోటీ చేసేందుకు మోత్కుపల్లి నరసింహులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ సంగారపు ప్రసాద్, కె వి ఎల్ ఎన్ రావు, మీసాల ఉప్పలయ్య, మీసాల స్వామి, పల్లె కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూసుఫ్ కు పలువురి పరామర్శ



**మాడ్గులపల్లి, ఆగస్టు 24(మనం న్యూస్) :** మండలంలోని అగామోత్కుర్,గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్ యూసుఫ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మోసీన్ అలీ మాడ్గులపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య మర్రి మీడియా చైర్మన్ మర్రి ఎలియాస్ మాడ్గులపల్లి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి గురువారం ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న యూసుఫ్ ను పరామర్శించి అతనిఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో షేక్ అబ్దుల్ మియాజాని తదితరులు పాల్గొన్నారు.

# మలకపేట యశోద హాస్పిటల్ లో అరుదైన వైద్యం

**--యువకుడి ప్రాణాలు కాపాడిన హాస్పిటల్ వైద్య బృందం**
**- వర్షం వ్యక్తం చేసిన యువకుని బంధువులు**

**నల్గొండ, ఆగస్టు 24 (మనం న్యూస్ ):** హైదరాబాద్ మలక్ పేట యశోద ఆసుపత్రిలో అరుదైన బ్లడ్ క్యాన్సర్ బాధపడుతున్న నల్గొండకు చెందిన యువకుడికి అరుదైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడినట్లు డాక్టర్ రోహిత్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రాణాంతకమైన, ప్రమాదకరమైన వ్యాధుల్లో బ్లడ్ కాన్సర్ ఒకటని రోగికి మెరుగైన వైద్యం నిరంతర వైద్య పరమే దీనికి చాల అవసరం అవన్నీ ఉన్నా ప్రాణాలు నిలవడం ఒక్కొక్కసారి కష్టము అన్నారు.సరైన సమయంలో అత్యుత్తమ వైద్య సేవలను అందిచడ ంవలన రోగుల జీవితాన్ని కాపాడవచ్చుఅని తెలిపారు.నల్గొండ జిల్లాకు చెందిన యువకుడిని నిరంతర జ్వరం, రక్తస్రావం లక్షణాలతో మలక్ పేట యశోదా హాస్పిటల్ కి తీసుకొచ్చారు. హాస్పటలో జరిపిన పరీక్షలలో అతనికి అక్యూట్ మైటొయిడ్ లుకేమియా



అరుదైన బ్లడ్ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. యశోదా హాస్పిటల్ వైద్య బృందం తో కలిసి యువకుడికి 5 రౌండ్ల కిమోథెరపీ ఇవ్వడం. ద్వారా బ్లడ్ క్యాన్సర్ని నయం చేసి ప్రాణ దానం శేషమన్నారు. క్యాన్సర్ కి అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్న అత్యాధునికమైన వైద్య విధానాలు, పరికరాలు, వైద్యం కలిగిన యశోదా హాస్పిటల్ ఈ అరుదైన ఘనతను సాధించడం విశేషంఅని పేర్కొన్నారు. సరైన సమయంలో సరైన వైద్యం అందందగలిగితే క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమములో యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ డా. గోరుకంటే పవన్, మలక్ పేట్ యూనిల్ హెడ్ కె శ్రీనివాస్ రెడ్డి, జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



**చింతపల్లి ఆగస్టు 24 ( మనం న్యూస్):** వాహన చోదకులందరూ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని చింతపల్లి ఎస్సు సతీష్ రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంతో పాటు సాగర్ హైవేపై గురువారం వాహనాలను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారిపై వెళ్లే వాహనాచోదకులు అందరూ తప్పకుండా అనుమతి పత్రాలతో పాటు లైసెన్స్ కచ్చితంగా ఉంచుకోవాలన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సాగర్ హైదరాబాద్ రహదారిపై నెంబర్ ప్లేట్లు లేని 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఎవరైనా అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**మేళ్లచెరువు, ఆగస్టు 24(మనం న్యూస్) :** మండల పరిషత్ కార్యాలయం నందు కొట్టే పద్మ సైదేశ్వరరావు అధ్యక్షతన జనరల్ బాడీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు.. ప్రజలకి అందుబాటులో ఉండి శాఖపరమైన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు... ఈ సందర్భంగా రెవెన్యూ, వైద్య, ఆరోగ్య, విద్యా శాఖ,పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ మరియు వివిధ శాఖలపై ఆయా గ్రామాలకు సంభందించిన అభివృద్ధి కార్యక్రమాలను మండల అధికారులు చదివి వినిపించడం జరిగింది. ఈ సమావేశంలో జడ్పిటిసి పద్మ, వైస్ ఎంపీపీ గోపిరెడ్డి, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ గారు, ఆయా శాఖల మండల అధికారులు, సర్పంచ్ లు , ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు మరియు పాత్రికేయ మిత్రలు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే టీడీపీ లక్ష్యం..!

## పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు..!

**మిర్యాలగూడ ఆగస్టు 24 (మనం న్యూస్) :** పార్టీ స్థాపన నాటి నుంచి అధికారంలో ఉన్న ప్రతిపక్షమైన ప్రజా సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ శ్రేణులు పనిచేస్తున్నాయని పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు , నియోజకవర్గ ఇంచార్జ్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో టీడీపీ పార్టీ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టీడీపీ పార్టీ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించిందన్నారు. ఆ పార్టీ ప్రభుత్వ హయాంలో ఎంతో మంది బీసీ నేతలకు కీలక పదవులు ఇచ్చి సామాజిక న్యాయం చేశారన్నారు. పార్టీలో ఎదిగి ఇతర పార్టీలకు వెళ్లినప్పటికి నిజమైన లీడర్లు, క్యాడర్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తోందన్నారు. టీడీపీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. టీడీపీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మైనార్టీ నేత నసిరుద్దీన్ బాబా, మండల కన్వీనర్ చిలకల వెంకన్న, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గంధం శ్రీనివాస్, టీఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు, మున్నా వెంకటేశ్వర్లు, పడిగపాటి రాంరెడ్డి, సైదా నాయక్, మదార్, నాగేందర్,అనంతరాములు ,వెంకటేశ్వర్లు, శంకర్ రావు, నవీన్, వెంకట్ రెడ్డి తదితరులున్నారు.



## శతగాత్రులను పరామర్శించిన నియోజకవర్గం ఇంచార్జ్ వెంకన్న

**చింతలపాలెం, ఆగష్టు 24(మనం న్యూస్):** సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం పిక్లనాయక్ తండాకు చెందిన రూపావత్ సైదా అతనితో పాటు ఇంకో ఇద్దరు వ్యక్తులు తుమ్మల తండా గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది ఊరేగింపు సందర్భంగా టపాసులు బాణాసంచా కలుస్తుండగా ప్రమాదం సంబావించడం జరిగింది ప్రమాద స్థలం నుండి ఖమ్మం వ్యాక్స్ క్యూర్



హాస్పిటల్ లో జాయిన్ కావడం జరిగింది జాయిన్ అయినా శతగాత్రులను ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంచార్జ్ కుక్కల వెంకన్న హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి వారి పరిస్థితి గురించి డాక్టర్స్ తో మాట్లాడి అడిగి తెలుసుకోవడం జరిగింది ఇలాంటి సంఘటనలు జరగడం చాలా దురదృష్టకారం వారు తొందరగా కోలుకోవాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను రాబోయే రోజులలో ఓజో ఫౌండేషన్ వారి కుటుంబలకు అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో హనుమా నాయక్, రవి నాయక్, నాగరాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు

## చంద్రయాన్ 3 విజయంలో... ప్రీమియర్ ఎక్స్ క్లూజివ్ కంపెనీ ఉద్యోగుల కీలక పాత్ర...

**యాదగిరిగుట్ట, ఆగస్టు 24 (మనం న్యూస్)** చంద్రయాన్ 3 ని శాస్త్రవేత్తలు విజయవంతంగా చంద్రుడిపై కి పంపించడంతో సక్సెస్ సాధించారని, చంద్రయాన్ 3 విజయంలో యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూర్ ప్రీమియం ఎక్స్ప్లోజింగ్ కంపెనీ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారు. ఇస్రోలో పని చేసేందుకు కావలసిన ఉద్యోగుల కాంట్రాక్టును పెద్దకందుకూర్ ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీ కు కేటాయించగా 400 మంది ఉద్యోగులను ఎంపిక చేశారు. వారు ఇస్రోలో పలు హోదాలలో విధులు నిర్వహిస్తున్నారు ప్రధానంగా చంద్రయాన్ 3 లో వినియోగించే సాలిడ్ ప్రొపైలెంట్ బూస్టర్ తమ ఉద్యోగుల తయారు చేశారని ప్రీమియర్ ఎక్స్ప్లోసివ్ కంపెనీ డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్ దుర్గ ప్రసాద్ తెలిపారు.ఇస్రో తమకు అప్పగించిన బాధ్యతల మేరకు తమ ఉద్యోగులను వారిని శ్రీహరికోటలో చేర్చామన్నారు. చంద్రయాన్ 3 మిషన్ విజయవంతం కావడానికి తమ ఉద్యోగుల పాత్ర ఉండడం మా కంపెనీకి గర్వ కారణం అన్నారు.. కాటేపల్లి లో పిఎస్ ఎల్ వి బూస్టర్ల తయారీ...... ఇస్రో నుండి వచ్చిన రిక్రూట్మెంట్ మేరకు మూటకొండూర్ మండలం కాటేపల్లిటి గ్రామంలో ఉన్న ప్రీమియర్ ఎక్స్క్లూజివ్ కంపెనీ టూ లో పిఎస్ఎల్వి బూస్టర్లు తయారీ చేస్తున్నామని ప్రీమియర్ ఎక్స్క్లూజివ్ లిమిటెడ్ కంపెనీ సంస్థ యాజమాన్యం తెలిపింది. దీనిలో భాగంగా నెల క్రితం 6 పిఎస్ఎల్వి బూస్టర్లను ఇస్రో తమకు కావాలని చెప్పగా మూడు బూస్టర్లను తయారు చేశామని తెలిపారు. దేశానికి గర్వకారణంగా నిలిచే ఇస్రో శాస్త్రవేత్తలకు మా కంపెనీ తయారు చేసేటువంటి పరికరాలకుఉద్యోగుల కృషి ఎంతో ఉందని తెలిపారు.




## దివ్యాంగుల ఆత్మగౌరవని మరింత రెట్టింపు చేసిన ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్

**పెన్‌పహాడ్, ఆగస్టు24(మనం న్యూస్):** సమాజంలో వికలాంగుల గౌరవని మరింత రెట్టింపు చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్‌ని జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య గ్రామ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆనంతారం గ్రామంలో దివ్యాంగులకు రూ. 4016 పెన్షన్‌ను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వికలాంగులకు ఇస్తున్న రూ. 3016పెన్షన్ సరిపోవడం లేదని బావించి రాష్ట్ర ముఖ్యమంత్రి రూ. 4016 ఇచ్చిన మాట నిలబెట్టుకున్ననారన్నారు. ప్రధాని సొంత రాష్ట్రంలో కూడా కేవలం 950 మాత్రమే ఇస్తున్నారని సకల జనుల ఆరాధ్యదైవం సీఎం కేసీఆర్‌ని లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మామిడి పరందములు, పొదిల నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు, కటల్ల నాగార్జున, షేక్ మస్తాన్, నారాయణరెడ్డి, షేక్ మైబెల్లి, బ్రాంచి పోస్ట్ మాస్టర్ ఆంజనేయులు, షేక్ చాంద్, షేక్ ముజీబ్‌ఖాన్, లబ్దిదారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, కదారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తం ..!

.. అభివృద్ధికి కేరాఫ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు .. బీఆర్ఎస్ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ యర్రమల్ల దినేష్

**మిర్యాలగూడ ఆగష్టు 24 (మనం న్యూస్) :** మిర్యాలగూడ నియోజకవర్గంలో మరోసారి బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని బీఆర్ఎస్ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ యర్రమల్ల దినేష్ దీమా వ్యక్తం చేశారు చేశారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర రావు పనిచేస్తున్నారని చెప్పారు. గడిచిన పదేళ్లుగా సీఎం కేసీఆర్ , మినిస్టర్ కేటీఆర్ నియోజకవర్గానికి వేల కోట్ల నిధులు శాంక్షన్ చేసింద్రన్నారు. మినీ రవీంద్ర భారతీ, కుల సంఘాలకు భవన నిర్మాణాలు, సమీకృత మార్కెట్, సీసీ, బీటీ రోడ్లను నిర్మిస్తూ ఎ వె ్మ ల్ే ్య అభివృద్ధికి కేరాఫ్ ౧ ా నిలిచారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ సహా ఇతర ంస క్షే ప ౧ పథకాలతో పేద వర్గాలకు ఆర్థిక భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ఎటువంటి అవసరమైన పనులు చేపట్టాలో నిరంతరం ఆఫీసర్లు, లోకల్ ప్రజాప్రతినిధులతో సమీక్షలు చేస్తూ ఆ దిశలోనే అభివృద్ధి పనులు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్న నల్లమోతు భాస్కరరావును మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పెదమాం జీవన్ , గంధమళ్ల చింటూ, రాము తదితరులున్నారు.




## చెరువుగట్టు దేవస్థానంలో టెండర్ హక్కులకు ప్రకటన

**చిట్యాల, ఆగస్ట్ 24(మనం న్యూస్ ):**

శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము చెరువుగట్టు నందు తేదీ 01-09 2023 నుండి 31-08-24 వరకు ఒక సంవత్సర కాలం పరిమితికిగాను, వివిధ హెచ్1 టెండర్ హక్కులకు మరియు తేదీ 15-06-2023 నుండి 31-06-2023 వరకు నిల్వగల తలనీలాలు స్వాధీన పరుచుకుని హక్కునకు సీల్ టెండర్ కం బహిరంగ వేళములు నిర్వహించబడుచున్నవి. టెండర్ షెడ్యూల్ పొందినవారు తేదీ30-08-2023, ఉదయం 11 గంటలకు దేవస్థాన మహా మండపము ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ నందు వేయవలెను. అట్టి సీల్ టెండర్లను అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు దేవాదాయ శాఖ అధికారి పర్యవేక్షణలో మరియు టెండర్దారుల సమక్షంలో తెరవబడును. వేలం వాటి యొక్క వివరాలు 1) తేదీ 15-06-2023 నుండి 31-08-2023 వరకు నిలువ గల స్వాధీన ఎరచుకొను హక్కు, తేదీ 01-09-2023 నుండి 31-08-2024 వరకు, ఎనిమిది లక్షల డిపాజిట్ చేయవలెను.2) కొబ్బరి చిప్పల సేకరించుకొను హక్కు కొరకు మూడు లక్షల డిపాజిట్ చేయవలెను. 3) హోటల్ నిర్వహణ హక్కు కొరకు మూడు లక్షలు డిపాజిట్ చేయవలెను.4) పూలు అమ్ముకొని హక్కు కొరకు లక్ష రూపాయల డిపాజిట్ చేయవలసి ఉంటుంది. ఇట్టి సీల్ టెండర్లో పాల్గొని వారు తేదీ28-08-2023మరియు 29-08-2023 రోజులలో కార్యాలయ పని వేళలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఒక్కొక్క షెడ్యూల్ కు రూపాయలు 500 మరియు తలనీరాల స్వాధీన పరుచుకొని హక్కునకు ఒక్కొక్క షెడ్యూల్ కు 3000 రూపాయలు చెల్లించి రసీదు పొందగలరు. ఇట్టి టెండర్లకు సంబంధించిన పూర్తి వివరములు దేవస్థాన కార్యాలయ పనివేళలో అడిగి తెలుసుకునగలరు. లేదా దేవస్థానం ఫోన్ నెంబర్ 9100023701,9491000701 లను సంప్రదించగలరని కార్యనిర్వాహణాధికారి ఎస్. నవీన్ తెలియజేశారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు



**తిరుమలగిరి/జాజిరెడ్డిగూడెం ఆగస్టు24(మనం న్యూస్):**

తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం పార్టీ చేస్తున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై జాజిరెడ్డిగూడెం మండల జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మత్స్యకార్మిక సొసైటి ఛైర్మన్ మామిడి రవిముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మానబోతుల నరేష్, నాయకులు నోముల వీరనర్సయ్య, కడెం వెంకటయ్య, కడెం శ్రీను, వాకిటి శ్రీను, బైరు నరేష్, ఈదుల అర్వపల్లి, బింగి సాయి, మామిడి లింగయ్య, పెరబోయిన వినయ్ వారితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇస్రో ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన




**ఆత్మకూర్ (ఎం), ఆగస్టు 24 (మనం న్యూస్):** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చేపట్టిన అంతరిక్ష పరిశోధనాలో భాగంగా చాంద్రయాన్3 ప్రయోగం చంద్రకక్షను దాటుకొని చంద్రునిపై దిగిన సందర్భంగా మరియు చంద్రునిపై చేరుకున్న నాలుగో దేశంగా, అదేవిధంగా దక్షిణ ధృవం చేరుకున్న మొదటి దేశంగా మన భారత్ అవతరించిన శుభసందర్భంగా ఆత్మకూర్ హై స్కూల్ దగ్గర గల నేతాజీ విగ్రహం వద్ద గురువారం నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో బ్రిలియంట్ స్కూల్ మరియు సరస్వతీ విద్యాలయం విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేసి చంద్రయాన్ ఉపయోగాలు ఇస్రో ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు ప్రతికంఠం శంతన్ రాజు ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీక్రిష్ణ సరస్వతీ విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నరసయ్య బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి మరియు యాస మహేందర్, గడ్డం సతీష్, అఖిల్, మాల నరేష్, సాయిరాం, వంశీ, భరత్ మరియు నేతాజీ యువజన మండలి సభ్యులు ఇరు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## బీజేపి మండల యువ,మహిళా మోర్చ కమిటీల ఎన్నిక

**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 24 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల బీజేపి యువ మోర్చ మండల అధ్యక్షులు గా టి రేపాక గ్రామానికి చెందిన పిక్క పరుషరాము, మహిళా మోర్చ మండల అధ్యక్షురాలుగా లింగరాజుపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల అనిత సత్తిరెడ్డిని నియమిస్తూ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బిక్షపతి,రవీందర్ నాయకులు ఇంద్రారెడ్డి, కాశీనాథ్, సత్యనారయణ, దయ్యాల కుమార్, మజ్జిగ నరేష్, ఉప్పలయ్యా, శివలింగం, బాలనరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆశీర్వాదమే మళ్ళీ టికెట్ ఇప్పించింది

– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,ఆగస్టు24,మనంన్యూస్:** సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డిని ప్రకటించడంతో చిల్లేపల్లి నుండి హుజూర్‌నగర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు హారతి ఇస్తూ నియోజకవర్గంలోకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేరేడుచర్లలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఇంతపెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికిన హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. అసత్యాలు ప్రచారంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మించినోడు లేడని, ఇక రానున్న ఎన్నికల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పతనం తప్పదన్నారు. హుజూర్‌నగర్‌లో మళ్ళీ ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అన్నారు. హుజూర్‌నగర్–కోదాడ నియోజకవర్గంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సతీమణి ఉత్తమ్‌పద్మవతి ఓడిపోవడం ఖాయమన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ బలగాన్ని ఎదుర్కొనే దమ్ము కాంగ్రెస్ పార్టీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేదని, 50వేల మెజార్టీ అని చెప్పుకుంటున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కనీసం ఓట్లు కూడా రావని, నియోజకవర్గ వ్యాప్తంగా సీసీరోడ్లు, డ్రైనేజీలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యేగా నేను గెలిచిన తర్వాత నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా అత్యధిక నిధులు తేవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అటు దేశంలో రాష్ట్రంలో లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేస్తుంటే కేసులు వేయించడంలో కాంగ్రెస్ పార్టీ ముందున్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రజలకు ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెప్తుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల అధ్యక్షులు , ప్రధానకార్యదర్శులు, మహిళ సంఘం అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేవికే క్షేత్రాన్ని సందర్శించిన మహారాష్ట్ర ఎమ్మెల్సీ నిలయ్‌నాయక్

**గరిడేపల్లి,ఆగస్టు24,మనంన్యూస్:** మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని కేవికే క్షేత్రాన్ని మహారాష్ట్ర యవత్మల్ జిల్లా శాసనమండలి సభ్యులు నిలయ్‌నాయక్ క్షేత్రాన్ని సందర్శించి కేవికే చేపడుతున్న విస్తరణ అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారని ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి. లవకుమార్ తెలిపారు. ఈ పర్యటనలో బి. లవకుమార్ కేవికే స్థాపన ప్రస్తుతం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ప్రదర్శన క్షేత్రాలు, ఉత్పత్తి విభాగాల గురించి, కృషి విజ్ఞాన కేంద్రంలో ఉన్న భూసార పరీక్షా కేంద్రం, జీవన ఎరువుల ఉత్పత్తి విభాగం, అజోల్లాసాగు, మిశ్రమ చేపల పెంపకం, వర్మీకంపోస్ట్ వర్మీ వాష్, ప్రోట్రేలలో కూరగాయల, పూలనారు మొక్కల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, వరిసాగు మొదలగు క్షేత్రాల గురించి కేవికే శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నిలయ్‌నాయక్ మాట్లాడుతూ.... రైతుల సేవ కొరకు కేవికే చేపడుతున్న వివిధ కార్యక్రమాలను కొనియాడారు. ఈ కేవికే రైతుల కోసం మరెన్నో కార్యక్రమాలు చేయాలని, రైతులను సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించలని తెలిపారు. రైతులకు వ్యవసాయం పై అయ్యే ఖర్చు తగ్గడమే కాకుండా దిగుబడికి మంచి ధర రావడం వలన ఆర్థికంగా త్వరగా



ఎదగవచన్నరు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు నరేష్, ఆదర్శ్, కిరణ్, మాదురి, సుగంధి, సిబ్బంది ఉపేందర్, సైదులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బిజేపి అధికారంలోకి రావడం ఖాయం



**పెన్‌పహాడ్**

**ఆగస్టు 24 మనం న్యూస్:** రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ పుదుచ్చేరి ఎమ్మెల్యే అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సత్యగార్డెన్ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ..... తెలంగాణ ప్రవాస్‌యోజన పథకం ద్వారా పేద ప్రజల సొంతింటి కలను సాధ్యం చేసేది బిజేపినేనని తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సంకినేని వరుణ్, కర్నాటికిషన్, వీరేంద్ర, వెంకటేశ్వర్లు, సంజీవ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**మేళ్ళచెరువు,ఆగస్టు24,మనంన్యూస్:** మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ కొట్టే పద్మసైదేశ్వర్‌రావు అధ్యక్షతన జనరల్ బాడీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ కొట్టే పద్మసైదేశ్వర్‌రావు మాట్లాడుతూ.... అన్ని శాఖల అదికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ప్రజలకి అందుబాటులో ఉండి శాఖపరమైన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ, వైద్య, ఆరోగ్యం, విద్యశాఖ, పంచాయితీరాజ్, శిశు సంక్షేమ, విద్యుత్‌శాఖ, మిషన్ భగీరథ, వివిధ శాఖలపై ఆయా గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను మండల అధికారులు చదివి వినిపించడం జరిగింది. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పద్మగోవిందరెడ్డి, వైస్ ఎంపీపీ గాయం గోపిరెడ్డి, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, ఆయాల శాఖల మండల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఎస్సీ కమిటీ హాల్ ఆర్చి పనులకు శంకుస్థాపన

**హుజూర్‌నగర్,ఆగస్టు24,మనంన్యూస్:** మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో గురువారం ఎస్సీ కమిటీ హాల్ ఆర్చికి, నల్లపైపులైన్ పనులకు మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వార్డుకౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజా, పట్టణ కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి వీరబాబు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు సైదులు, సీనియర్ నాయకులు కస్తాల ముత్తయ్య, పెద్దమాదిగ సైదులు, శీను, శౌరిబాబు, వెంకన్న, నాగార్జున, కృష్ణమూర్తి, మహిళనాయకురాలు పాల్గొన్నారు.



## ఈనెల 27న లక్కవరంలో ముత్యాలమ్మ పండుగ

**హుజూర్‌నగర్,ఆగస్టు24, మనంన్యూస్:** మండల పరిదిలోని లక్కవరం గ్రామంలో ఈనెల 27న జరిగే ముత్యాలమ్మ పండుగలో భాగంగా గురువారం చల్లకొండ ఎత్తడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ చమకురి గురుపథం, చామకూరి మధు, బొమ్మగాని శ్రీనివాస్, ఎడ్ల కోటిరెడ్డి, వీరయ్య, కొనిగంటి కోటిరెడ్డి, దుగ్గి వెంకన్న, కొత్తపల్లి లింగయ్య, రానపంగు వెంకన్న, జడ మల్లయ్య, నాగయ్య, రాము, రామకృష్ణ, సంసోను, సైదులు, మట్టయ్య, రాంబాబు, పాల్గొన్నారు.



## ఈదుల పర్రె తండాలో ఘనంగా సీత్లా పండుగ

**తిరుమలగిరి ఆగస్టు 24 మనం న్యూస్:** పట్టణంలోని ఈదులపర్రె తండాలో సీత్లా పండుగను గురువారం ఆ గ్రామ గిరిజన మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రధాయ దుస్తుల వేషధారణలో డప్పుచప్పుళ్లకు తగినట్లుగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్య వేధిక జిల్లా అధ్యక్షుడు భూక్యా పరదేశి నాయక్, గిరిజన నాయకులు భూక్యా కూమార్‌నాయక్, నరేష్‌నాయక్, రాజు, వినోద్, జయ్ నాయక్, శ్రవణ్‌నాయక్ తదితరులు పాల్గోన్నారు.



## బిసిలకు 23 సీట్లు కేటాయించడం అప్రజస్వామికం

**తిరుమలగిరి ఆగస్టు 24 మనం న్యూస్:** రాష్ట్రంలో 60 శాతం జనాభ ఉన్న బడుగు బలహీన వర్గాలకు 23 సీట్లను బిఆర్ఎస్ పార్టీ కేటాయించడానికి నిరసన గా గురువారం మహత్మ గాంధీ జ్యోతిభాపూలే విగ్రహంముందు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ... బిఆర్ఎస్ కేటాయించిన సీట్లను పునర్‌పరిశీలించి, సర్వే చేయించుకుని బిసిలలోని కులాలకు టికెట్లను కేటాయించాలని డిమాండ్‌చేశారు. అలాగే కాంగ్రెస్, బిజేపిలు సైతం బిసిల జనాభ దామాష ప్రకారం సీట్లను కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తగట్టు మల్లయ్య, మహేష్‌గౌడ్, చంటి, చారి, శ్యామ్‌యాదవ్, బ్రహ్మం, గణేష్, ఉపేందర్, శ్రీనివాస్, యాదగిరి, సోమన్న, మహేష్, రమేష్, తదితరులు పాల్గోన్నారు.



## ఇస్రో శాస్త్రవేత్త సుష్మా తల్లిదండ్రులకు ఘనసన్మానం



**గరిడేపల్లి,ఆగస్టు24,మనంన్యూస్:** భారతదేశ కీర్తి ప్రతిష్టలు ఇనుమడించేలా చంద్రయాన్– 3 విజయంలో కీలక పాత్ర పోషించిన సూర్యపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన ఇస్రో శాస్త్రవేత్త బండ సుష్మా తల్లిదండ్రులకు నేరేడుచర్ల రాష్ట్ర స్వయం సేవక్ సంఘం ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం బండ సుష్మా తల్లిదండ్రులు బండ నర్సిరెడ్డి– మాధవి దంపతులన శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ సభ్యులు మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, నోముల మల్లేశంలు మాట్లాడుతూ.... భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అద్భుతం సృష్టించిందని విక్రమ్ ల్యాండర్ జాబిల్లిపై విజయవంతంగా అడుపెట్టిందని ఇంతటి చారిత్రాత్మకమైన విజయంలో పాలుపంచుకున్న సుష్మ తల్లిదండ్రులు అభినందనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శేఖర్, మాశెట్టి మోహన్, శ్రీనివాస్‌రెడ్డి, గెల్లి శ్రీనివాస్, రాము, డా. బొల్లిగొర్ల ఉపేందర్, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వరప్రసాద్, రవి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో లక్ష్మీ సీడ్స్ కేంద్రంగా నకిలి పురుగుల మందుల విక్రయాలు

**– సుమారు రూ. 50లక్షల విలువైన అనుమతులు లేని పురుగుల మందులు సీజ్**
**– వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో విచారణ**

**హుజూర్‌నగర్,ఆగస్టు24,(మనంన్యూస్):** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న లక్ష్మీ సీడ్స్ ఫెర్టిలైజర్స్ దుఖాణం కేంద్రంగా అనుమతులు లేకుండా ప్రముఖ కంపెనీలకు చెందిన కలుపు, పురుగుల మందు, తెగులు నివారణ మందులను విక్రయిస్తున్నట్లు ఆయా కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఆరోపించారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం పట్టణంలోని లక్ష్మీ సీడ్స్ షాపుకు సంబంధించిన 2గోడౌన్‌లలో వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. మండల వ్యవసాయాధికారి స్వర్ణ తెలిపిన వివరాల ప్రకారం ... 2గోడౌన్‌లలో 6కంపెనీలకు చెందిన ఎటువంటి రషీద్‌లు లేకుండా కంపెనీ ప్రతినిధుల ప్రమేయం లేకుండా సుమారు రూ. 50లక్షల విలువైన అనుమతులు లేని పురుగుల మందులను గుర్తించి వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. సంబంధిత షాపు యజమాని అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో సంప్రదించగా నేను లోకల్‌లో లేనని వాటికి సంబంధించిన పూర్తి వివరాలు, రషీద్‌లు మీకు అందజేస్తానని తెలిపార ని అధికారులు తెలియజేశారు. ఫెర్టిలైజర్ కంపెనీ ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీ సీడ్స్‌కు సబంధించిన గోడౌన్‌లో అనుమతులు లేని పురుగుల మందులు గుర్తించి వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ విచారణలో మండల వ్యవసాయాధికారి స్వర్ణ, తహశీల్దార్ నాగార్జున్‌రెడ్డి, ఆర్ఐ షరిష్, ఏఈవో నరేష్, ఫెర్టిలైజర్ కంపెనీ ప్రతినిధులు ఉన్నారు.





# సామాజిక తెలంగాణ ఏర్పాటు, ప్రజాస్వామ్య పునరుద్ధరణే భాజపా లక్ష్యం..

– భువనగిరి ఖిలాపై కాషాయ జెండా ఎగురవేయడం ఖాయం... – అవినాష్ జాదవ్ , పి.వి. శ్యామ్ సుందర్ రావు

**భువనగిరి, ఆగస్టు 24 (మనం న్యూస్):** భువనగిరి మండలం, కూనూరు గ్రామంలో యాదాద్రి ఫంక్షన్ హాల్ లో జరిగినటువంటి ఎమ్మెల్యే ప్రవస్ వర్క్ షాప్ కి ముఖ్య అతిథిదులుగా, కర్ణాటక చించోలి ఎమ్మెల్యే డాక్టర్ అవినాష్ జాదవ్, మరియు యాదాద్రి బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్రావు పాల్గొన్నారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే అవినాష్ జాదవ్ మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో 90 రోజులు కార్యకర్తలందరూ కంకణ బద్ధులై పార్టీ గెలుపు కోసం కృషిచేసి అలాగే నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాల గురించి గ్రామ గ్రామాన వివరించి భారతీయ జనతా పార్టీని గెలుపు దిశగా తీసుకువెళ్లలని చెప్పారు.అదేవిధంగా శ్యాంసుందర్రావు మాట్లాడుతూ రాష్ట్రం లో ఉద్యమ ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన జరుగుతుందని, నియంత్రుత్వ కేసిఆర్ ను గద్దె దించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని, రానున్న రోజుల్లో భువనగిరి ఖిలాపై కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని పి.వి. శ్యామ్ సుందర్ రావు తెలిపారు. ఈ సమావేశానికి భువనగిరి మండల అధ్యక్షుడు నల్లమాస శేఖర్ గౌడ్ సభ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, గూడూరు నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగరావు సీఎన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్కా కృష్ణ, రాజశేఖర్ రెడ్డి, రాచకొండ కృష్ణ, కాసాని శ్రీనివాస్, మట్ట ఆంజనేయులు, వడ్డబోయిన వెంకటేష్, కొత్తపల్లి చంద్రశేఖర్, నరేష్ నాయక్ బుగ్గ దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శిలు మాటూరి అనిల్ గౌడ్, ములుగు సాయి మోహన్. మండల నాయకులు, మోర్చ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నకిరేకల్ కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలంటూ నేతకాని దరఖాస్తు



**చిట్యాల, ఆగస్ట్ 24(మనం న్యూస్ ):** గాంధీ భవన్ లో గురువారం కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గం అభ్యర్థిగా అవకాశం కల్పించాలంటూ అప్లికేషన్ ఇచ్చిన నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నేతకాని కృష్ణయ్య. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు దేవస్థానం మాజీ ఛైర్మన్ పున్నపురాజు యాదగిరి,గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేష్, పిఎసియస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, చీర లింగస్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు మధగొని గోపి గౌడ్, వంటేపాక శివ, కట్ట సాయి పాల్గొన్నారు.

# చంద్రయాన్–3 విజయవంతం పట్ల విద్యార్థుల హర్షం



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు24(మనం న్యూస్):** చంద్రయాన్–3 విజయవంతం అయిన సందర్బంగా నాగారం కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు సంబరాలలో భాగంగా ఇస్రో శాస్త్రవేత్తలకు వినూత్న రీతిలో ఇస్రో అనే ఆంగ్ల అక్షరాలతో కూర్చొని అభినందలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎస్‌వో శిరీన్, మొహమ్మద్, సీఆర్‌టీలు పుష్పలత, సునిత, శ్రీలత, రామకళ, అనూష, మహేశ్వరిలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు24 (మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంను విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాణి, కబడ్డి అసోసియేషన్ జిల్లా ఛైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**వలిగొండ, ఆగస్టు 24 (మనం న్యూస్):** కర్రలు గొడ్డలితో దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన గోర్ల మంజుల ఫిర్యాదు చేశారు. తమ పాలి వాండ్లు అయినా గోర్ల ఐలయ్య, అతని కుమారుడు గొర్ల పాండు, గోర్ల భారతమ్మ, తోటకూర గోపాలు, తోటకూర ప్రశాంత్ భూతగాదాలు దృష్టిలో ఉంచుకొని ఈనెల 23 రాత్రి 8 గంటల సమయంలో మేము ఇంట్లో ఉండగా చూసి మా ఇంట్లోకి చొరబడి నాపై నా భర్త కుమారునిపై గొడ్డలి, కర్రలతో దాడి చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ఇంటి పైకి వచ్చి దాడి చేస్తున్న విషయాన్ని గమనించిన గ్రామస్తులు అడ్డు తగలడంతో మిమ్మల్ని ఎప్పుడైనా చంపుతామని హెచ్చరించుకుంటూ పారిపోయారని వారు ఆ పిటిషన్ లో పేర్కొన్నారు. అదే రాత్రి 100 కాల్ కాల్ చేయడం జరిగిందని వారు అన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై పెండ్యాల ప్రభాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# ఓటర్ల ప్రత్యేక డ్రైవ్ నిర్వహణ



**చింతలపాలెం, ఆగష్టు 24(మనం న్యూస్) :** ఈ నెల 26, 27, సెప్టెంబర్ 2,3 న ఓటర్ల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తాసీల్దార్ తుమ్మల సురేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో ఆయా గ్రామాల్లో సంబంధిత బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటర్ల నమోదు, సవరణల కోసం సెప్టెంబర్ 19న చివరి తేది అన్నారు. కొత్త ఓట్ల కోసం ఫారం నెంబర్ – 6, ఓటర్లలో ఏమైనా సవరణలు ఉంటే ఫారం నెంబర్ – 8 లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# ఇంద్రసేనారెడ్డికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి నివాళి



**త్రిపురారం, ఆగష్టు 24(మనం న్యూస్):** మండలంలోని దుగ్గేపల్లి గ్రామానికి చెందిన,పెద్ది రెడ్డి ఇంద్ర సేనా రెడ్డి అనారోగ్యంతో మరణించటం జరిగింది .వారి నివాసంలో వారి పార్థివ దేహాన్ని ఎంఎల్‌సి కోటిరెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలహాదారుడు సూదిని వెంకట్ రెడ్డి,త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ యం.పి.పి ముఖ్య సలహాదారుడు రామచంద్రయ్య,అన్నారం మాజీ సర్పంచ్ ఠాగూర్ రెడ్డి,యువ నాయకులు వినయ్ రెడ్డి,రాములు,మరియు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.